# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా47వ ఆవిర్భావ దినోత్సవం



**గుంతకల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణ మెయిన్ రోడ్డు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు జిల్లా ఇన్చార్జి కొలిమి రామాంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు జరిగినది.ఈ కార్యక్రమం నందు స్థానిక బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.ఈ సంద ర్భంగా నాయకులు కొలిమి రామాంజనేయులు మాట్లాడుతూ, బీజేపీ దేశ సేవకు అంకితభావంతో పనిచేసే పార్టీ అని, సాధారణ కార్యకర్త నుండి దేశ ప్రధాన మంత్రి వరకు ఎదిగే అవకాశాలు కల్పించే గొప్ప ప్రజాస్వామ్య సంస్థ అని పేర్కొన్నారు. 1980లో స్థాపించబడిన బీజేపీ, తన సిద్ధాంతాలు మరియు విలువలతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. కేవలం రెండు పార్లమెంటు స్థానాలతో ప్రారంభమైన బిజెపి పార్టీ ప్రయాణం కార్యకర్తల కృషితో అంచలంచెలు గా ఎదుగుతూ 303 స్థానాల స్థాయికి ఎదుగుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు కల్పించా రువంటి అనేక రంగాల్లో బీజేపీ ప్రభుత్వం విశేష సేవలు అందిస్తున్నదని తెలిపారు.అలాగే కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతిభ ఉన్న నాయకులను గుర్తించే విషయంలో పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆ దిశగా పార్టీ సంస్థాగతంగా ఎదుగుదలకు ప్రతి ఒక కార్యకర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కూడా బీజేపీ మరింత బలంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి కొలిమి రామాంజనేయులు.న్యూ టౌన్ పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు,.జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి.మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పసుపుల హరిహర నాథ్.నమామి గంగే రాష్ట్ర సభ్యులు కొలిమి శేఖన్న.సీనియర్ నాయకులు పురంధర్.మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వ నాథ్.సీనియర్ నాయకులు బండారు కృష్ణమూర్తి.గుర్రం సూర్యనా రాయణ.దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎం రామాంజ నేయులు.మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి.పట్టణ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్.కార్యదర్శి నారాయణరెడ్డి.కోదండ రామస్వామి ట్రస్టు సభ్యులు కరణం వెంకట రమణ.త్రిలోక నాథ్.ఏబీవీపీ నాయకులు నాగార్జున.బీజేవై ఎం నాయకులు జయరాములు.నాగరాజు గోపికృష్ణ.నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా


# పేరూరు కాలువకు భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వండి

- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- యాడికిలో చంద్రబాబును కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందజేత
- సోమరవాండ్లపల్లి రిజర్వాయర్, పంప్ స్టేషన్ల నిర్మాణంపై విజ్ఞప్తి
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** పేరూరు ప్రాజెక్టుకు నీరందించేందుకు చేపట్టిన కాలువ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరారు. జలధార - నీటి భద్రత కార్యక్రమంలో పాల్గొనడానికి యాడికికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును వారు మర్యాదపూర్వకంగా కలిశారు. హెలిప్యాడ్ వద్ద సీఎంకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఇందులో ప్రధానంగా పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ (పేరూరు) ఎత్తిపోతల నీటిపారుదల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 30శాతం పనులు పూర్తైనట్టు వివరించారు. అయితే భూమి కోల్పోయిన వారికి పరిహారం చెల్లించకపోవడంతో పనులు గతంలో నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు పనులు తిరిగి ప్రారంభమైనప్పటికీ, పరిహారం ఇంకా చెల్లించకపోవడంతో.. బాధిత రైతులు తమ పొలాల్లోకి ప్రవేశించకుండా అక్కడక్కడ అడ్డుకుంటున్నారన్నారు. దీనిపై గతంలోనే అనేక సార్లు అభ్యర్థించామన్నారు. సుమారు 929 ఎకరాల భూమికి సంబంధించిన రూ.46.03 కోట్లు విడుదల చేయాలని కోరారు. ప్రాజెక్టు ముందుకు సాగే విధంగా రైతులు సహకరించేలా పరిహారం సొమ్ము విడుదల చేయాలని కోరారు. అలాగే సుమారు 9వేల ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేసేందుకు 1.50 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో సోమరవండ్లపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కూడా చేపట్టాలని కోరారు. అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు ప్రధాన కాలువపై వివిధ ప్రదేశాలలో 4 పంపింగ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేయగా.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. వీటిని పరిశీలించి తగిన ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారు.



గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత

జేఎన్టీయూ 15వ స్నాతకోత్సవానికి హాజరైన అబ్దుల్ నజీర్ ను ఎమ్మెల్యే పరిటాల సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. స్నాతకోత్సవం అనంతరం గవర్నర్ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. స్నాతకోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జేఎన్టీయూ వీసీ,ఇతర అధికారులకు శు భాకాంక్షలు అలాగే గోల్డ్ మెడల్ అందుకున్న వారికి అభినందనలు తెలిపారు.

## మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో చెత్త బుట్టలు పంపిణీ






**గుంతకల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు. స్వచ్ఛ సర్వేక్షన్ (2025. 26) లో భాగంగా ఈరోజు గుంతకల్ పట్టణం లోని హనుమేష్ నగర్ లో ఉన్న రోటరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థులకు చెత్తను ఇంటి వద్దనే వేరుపరచుటకు గురించి నాలుగు రకాల చెత్త బుట్టలైన ఆకుపచ్చ, నీలం, ఎరుపు, మరియు నలుపు రంగు డబ్బాలను వాడటం మంచిదన్నారు అదేవిధంగా ఒకేసారి ఉపయోగించి పడి వేసే ప్లాస్టిక్ ను వినియోగించకూడదని దానివల్ల కలిగే పర్యావసనాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యక్షులు మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతకల్ పట్టణం హనుమేష్ నగర్ లో ఏరియా నందు పర్యటించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి





**గుంతకల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి హనుమేష్ ఏరియా నందు పర్యటించి రోటరీ స్కూల్, మరియు శంకరనంద కాలేజ్ ఇంటర్, మరియు మున్సిపాలిటీ రోడ్లను పర్యటించి ఇక్కడ ఉన్న చెత్త కాగితాలను రోడ్లలో ఉన్న కాగితాలు స్కూల్ దగ్గర ఉన్న డ్రైనేజీ కాలువలు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు ఉన్న ప్రజలకు మరియు విద్యా సంస్థలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అందుకు ఇక్కడ చెత్త కాగితాలు గాని డ్రైనేజీలు గాని ఇబ్బందులు పడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంత జేఎన్టీయూలో ఘనంగా 15వ స్నాతకోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్
- మిస్సైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా టెస్సీ థామస్ కు డాక్టరేట్ ప్రధానం
- 74 మందికి డాక్టర్ రేట్లు
- 31 మందికి బంగారుపథకాలు
- స్నాతకోత్సవానికి 40 వేల మందికి పైగా విద్యార్థులకు వివిధ డిగ్రీలు ప్రధానం










**అనంతపురం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలు సుస్థిర అభివృద్ధి బలమైన సామర్థ్యం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సోమవారం అనంతపురం జేఎన్టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన 15వ స్నాతకోత్సవానికి గవర్నర్ ఛాన్సలర్ హోదాలో మరియు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు శోభను చేకూర్చారు. అంతకుముందు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ వద్ద గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి, వై స్ ఛాన్సలర్ సుదర్శన్ రావు, రిజిస్టర్ కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డా. నాగప్రసాద్ నాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అత్యుత్తమైన విద్య అంటే కేవలం మనకు సమాచారాన్ని అందించేదే కాదని మన జీవితంలో సమస్త సృష్టిలో సామరస్యంగా ఉండేలా తీర్చిదిద్దేదని రవీంద్రనాథ్ ఠాకూర్ పలికిన మాటలు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ విస్తృతమైన సంలీతమైన ఉన్నత విద్యాభివృద్ధి చేస్తోందని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక విస్తరణ మౌలిక సదుపాయాల ఆధునికరణ సమగ్ర ఆర్థిక పునరజీవనం, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆహార శుద్ధి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోది నాయకత్వంలోని ప్రభుత్వం భారతదేశంను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా సాంకేతిక రంగాన్ని అనేక విధాలుగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. మీ జ్ఞానం మీకు మాత్రమే కాకుండా యావత్తు సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు తమ జీవితంలో ముందుకుసాగాలని నిజాయితీ పట్టుదల కరుణ అనే విలువలతో సత్ప్రవర్తనాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. నిరంతరం నేర్చుకుంటూ నూతన ఆవిష్కరణలు చేయాలి అన్నారు.తల్లిదండ్రులు కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారిని అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు పొందిన జ్ఞానం సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలన్నారు. అనంతరం కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలను,అలాగే పలువురికి పీహెచ్డీ పట్టాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం చిత్తూరు కడప కర్నూలు నెల్లూరు జిల్లాలోని సాంకేతిక ఔషధ కళాశాలలు జేఎన్టీయూ పరిధిలోకి వస్తాయని ఇంజనీరింగ్ ఫార్మసీ ఎంబీఏ ఎంసీఏ కళాశాలలు మొత్తం 130 దాకా ఉన్నాయన్నారు.

అన్ని కళాశాలలో కలిపి వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈరోజు బంగారు పథకాలు అలాగే విశ్వవిద్యాలయం దీని అనుబంధ కళాశాలలో బీటెక్, బిఫార్మసీ,ఎంటెక్,ఎం ఫార్మసీ ఎంసీఏ,ఎంబీఏ,ఫార్మసీ డి పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు పీహెచ్డీ డాక్టర్ రేట్లు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా సాంకేతిక విద్యలో అనంతపురం జేఎన్టీయూ జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని ముఖ్యంగా ప్రముఖ అంతరిక్ష క్షిపణి శాస్త్రవేత్త టెస్సీకు డాక్టరేట్ ప్రధానం గవర్నర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు ప్రముఖ శాస్త్రవేత్త టెస్సీ థామస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత,మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ యూనివర్సిటీలకు కళాశాలకు చెందిన ఆయా యాజమాన్య ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్ ,చిత్తూరు ఏఎస్పీదేవదాస్,అనంతపురం డి ఎస్ పి శ్రీనివాస్ అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు , నార్పల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి , అనంతపురం తాసిల్దార్ మోహన్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు విద్యాసంస్థల ప్రచార ఫ్లెక్సీలు కనపడినా చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏమిటి.?

- నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన పాఠశాల ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలి : ఏఐఎస్ఎఫ్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు వినతి



**అనంతపురం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల అడ్మిషన్లు ప్రారంభమంటూ ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ప్రసాద్ బాబు కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎన్నడూ లేని విధంగా 2026 27 అకాడమీ విద్యా సంవత్సరంకి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభం మా విద్యాసంస్థలలో చేరండి అంటూ నగరంలో ప్రధాన కూడలిలో యాడ్స్ రూపంలో ఉన్నటువంటి వాటికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అకాడక్ ప్రవేశాలు జూన్ నెల నుండి ప్రారంభమవుతుంది అప్పుడు అడ్మిషన్లు చేసుకోవడానికి రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేస్తుంది కానీ అనంతపురం నగరంలో కార్పొరేట్ విద్యా సంస్థలు ద న్యూ హారిజంటల్ బిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్,సంసిద్ స్కూల్ ఇలా మరికొన్ని పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభమంటూ యాడ్స్ రూపంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని తక్షణమే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఉన్నారని ఆరోపించారు. ఏర్పాటుచేసిన ప్రచార ఫ్లెక్సీల విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారో వాటిని తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నాయకులు తేజ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు

# మనకు బంగారం కన్నా నీరు విలువైంది.. ఒడిసి పట్టుకుందాం

- రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- కనుముక్కలలో జలధార-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం ప్రారంభం
- గాలి, ఎండ లెక్కచేయకుండా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్న సునీత
- వెల్దుర్తి-యర్రోనిపల్లి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
- ఏళ్ల నాటి రోడ్డు సమస్యకు పరిష్కారం చూపించామన్న ఎమ్మెల్యే






**అనంతపురం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** కరవు జిల్లా అయిన మన ప్రాంతంలో నీరు బంగారం కన్నా విలువైందని.. దానిని ఒడిసి పట్టుకుందామని రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార - నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆమె నియోజకవర్గంలో ప్రారంభించారు. చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. చెరువు వద్ద రైతులు, సాగునీటి సంఘాలతో సమావేశమై.. ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది చర్చించారు. చెరువుకు నీరు తీసుకుని రావడం దగ్గర నుంచి ఎలా వినియోగించుకోవాలన్న దానిపై 100రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో నీటి చెట్టు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రామగిరి మండలం కుంటిమద్దిలో ప్రారంభించారని.. ఇప్పుడు అలాంటి కార్యక్రమాన్నే యాడికిలో ప్రారంభించారన్నారు. జిల్లా పట్ల, ఇక్కడి రైతుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. రైతుల కోసం రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండ, గాలి, వానను సైతం లెక్క చేయకుండా ఇలాంటి పర్యటనలు చేస్తున్నారన్నారు. ఇదేదో హడావుడిగా ప్రారంభించి వెళ్లిపోయేది కాదని.. ప్రతి రోజు మనం బాధ్యత తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. హంద్రీనీవా ద్వారా శ్రీశైలం నుంచి ఇక్కడికి వరకు నీరు వస్తోందంటే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు నీటిని నిలుపుకుని భూమిలో భద్రంగా దాచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి.. నీరు వచ్చే మార్గాలను ఎలా విస్తృతం చేసుకోవాలి.. పూడిక తీత వంటి చర్యలు ఎలా చేయాలన్నది సాగు నీటి సంఘాలు చూడాలన్నారు. వారంతా రైతులతో చర్చించి వారి భాగస్వామ్యంతో ప్రణాళికలు చేయాలన్నారు. సరైన ప్రణాళికతో ప్రభుత్వానికి నివేదిక పంపితే కచ్చితంగా నిధులు వస్తాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 70లక్షలకు పైగా నిధులు వచ్చాయన్నారు. ముష్టికోవెల చెరువుకు 75లక్షలు, కనుముక్కల చెరువుకు 27లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు నడిపించాలని సూచించారు.

**- ఏళ్ల నాటి రోడ్డు సమస్యకు పరిష్కారం.. రూ.3.43కోట్లతో రోడ్డు నిర్మాణం**

చెన్నేకొత్తపల్లి మండలంలో గత కొన్నేళ్లుగా ప్రజలకు నరకయాతనగా మారిన వెల్దుర్తి-యర్రోనిపల్లి రోడ్డు సమస్యకు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిష్కారం చూపించారు. రూ.3.43కోట్లతో నిర్మించిన ఈ రోడ్డును ఆమె సోమవారం సాయంత్రం ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మండల టీడీపీ నాయకులు, స్థానిక ప్రజల మధ్య పండుగ వాతావరణంలో సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వెల్దుర్తి నుంచి బ్రాహ్మణపల్లి మార్గంలో రోడ్డు కంకర తేలి కనీసం ద్విచక్రవాహనం వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. అడుగడుగునా గుంతలతో ప్రజలు నరకం చూశారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఈ రోడ్డు గురించి ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ఈ విషయాన్ని తాను కూడా ప్రత్యక్షంగా చూశానన్నారు. ఈ రోడ్డు నిర్మిస్తానని ఆ రోజే హామీ ఇచ్చానని... ఇచ్చిన మాట ప్రకారం నిధులు తీసుకొచ్చి పూర్తి చేశామన్నారు. 8 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి.. 11 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపించామన్నారు. రోడ్డు ప్రారంభం కావడం పై స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో ఈ రోడ్డుపై వెల్దుర్తి వరకు ప్రయాణించాలంటే 30 నిమిషాల సమయం పట్టేదని ప్రస్తుతం ఆరు నిమిషాల్లో ఇక్కడికి చేరుకుంటున్నామని ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నీరు ఉంటే...సంపద ఉన్నట్లే



**- జలధారతో ప్రతి ఎకరానికి నీరు**

**- రాయలసీమను రతనాలసీమగా మారుస్తాశీ**

**- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్**

**యాడికి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** జలధారతో ప్రతి ఎకరానికి నీరు అందించి రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. యాడికి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలధార కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ముందుగా వేములపాడు గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకోగానే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, నాయకులు ఘన స్వాగతం పలికారు, అక్కడినుండి యాడికి మండల కేంద్రం మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా వేదిక వద్ద స్టాల్, ఫోటో ఎగ్జిబిషను సందర్శించారు. అనంతరం జలధార ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి.నిలబడిన నీటిని జలాశయంలో చేసేందుకు ప్రయత్నించాలి. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంట కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాలకు వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు-మీరు, నీరు-ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కొన్ని ఏళ్లపాటు నీరే లేదు. నష్ట పోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే. అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతం మేర సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్‌పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. హార్టికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాయలసీమ అభివృద్ధికి ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకం ద్వారా రూ.30 వేల కోట్లు వస్తాయన్నారు. 'పెట్టుబడులు ద్వారా మరో రూ.70 వేల కోట్ల రాబట్టి అభివృద్ధి చేస్తాం. గడిచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భ జలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్లుగా భూగర్భజలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకే భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయి. చేపట్టిన భూసంరక్షణ చర్యల కారణంగా 2.2 మీటర్ల మేర జలాలు పెరగటం సంతోషం కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాల్లో దీనిని ఓ ప్రజాఉద్యమంగా చేపట్టి విజయం సాధించారు.



ఈ ఉద్యమంలో ప్రజలందరికీ నేను తోడుగా ఉంటాను. జిల్లాలో 5.7 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వచ్చాయి. 20 వేలకుపైగా ఎండిన బోర్లలో నీరు అందుబాటులోకి వచ్చింది. ఒక్క జిల్లాలో రూ.96 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. భూగర్భజలాలు పెరగటం మూలంగా హరిత ప్రాంతం పెరిగింది. ఇవన్నీ సానుకూలమైన అంశాలు' అని ముఖ్యమంత్రి అన్నారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతున, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. తద్వారా రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చని అన్నారు. రిజర్వాయర్లలో నీళ్లు నిండుగా ఉంటే ఎప్పటికప్పుడు మనం వినియోగించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం నీటిని వేర్వేరు చోట్ల ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి నీరు తెచ్చుకుంటున్నాం. రాష్ట్రంలోనూ, రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకూ నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28, తాగునీటికి 158 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. మొత్తంగా 1300 టీఎంసీల వరకూ నీటి అవసరం ఉంటుంది. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకువచ్చాం. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి రబీకి, ఖరీఫ్‌కు ఇచ్చే నీటిని ఆదా చేసి శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలించాం. భూమినే జలాశయంగా మార్చుకుని వినియోగించు కోవటం ద్వారా మెరుగైన నీటి నిర్వహణ చేపట్టవచ్చు. రబీ, ఖరీఫ్ పంటలు పూర్తి అయ్యాక కూడా ప్రస్తుతం మన రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వ ఉంది. దేశంలోనే అతితక్కువ వర్షపాతం పడే అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం చూపిన చొరవ కారణంగా ఎక్కువ పండ్ల తోటలతో సంపన్నమైన ప్రాంతంగా మారిందని అన్నారు. గత పాలకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని, రూ.1.24 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని అన్నారు. కూటమి వచ్చాక గత ప్రభుత్వం పెంచిన సుమారుగా రూ.4,400 కోట్ల భారాన్ని కూడా ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. అలాగే తొలిసారి విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు. ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది. పిచ్చి






ముదిరి మావిగన్ అంటూ కొత్తపేరు తీసుకొచ్చారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్‌తో అవినీతి జరిగిందని అంటున్నారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాం. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం- నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పాలకులు రాష్ట్రంపై పగపట్టారని, రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతీ జిల్లాను అభివృద్ధి చేస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వనిదే. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదం నాణ్యతను దెబ్బతీశారు. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారు. రాష్ట్రంపై విద్వేషం చూపించే వారికి సహకరిస్తే పౌరులందరికీ నష్టం కలుగుతుంది. పెట్టుబడులు తీసుకువస్తుంటే వారిని బెదిరిస్తున్నారు. ఇలాంటి వారిని దూరం పెట్టాలి. కరెంటు, నీరు లాంటి దీర్ఘకాలిక సమస్యలను క్రమంగా పరిష్కరించుకుందాం. అందరికీ సమర్థవంతమైన, జవాబుదారీ పాలన ఇవ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రమే నా కుటుంబం. అందరికీ న్యాయం చేసే బాధ్యత మాది. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా చేయూత అందిస్తున్నాం. పెట్టుబడులు వస్తే.. ఆదాయం వస్తుంది అప్పుడే సంక్షేమం చేయగలం. సుపరిపాలనకు ప్రజలంతా సహకరించాలని' చంద్రబాబు విజ్ఞప్తి చేస్తున్నాను.

**ప్రజలమ**

అనంతపురం జిల్లా, తాడిపత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను యాడికి జలధార సభలో ముఖ్యమంత్రి చదవి వినిపించారు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేశారు. సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదికపైకి పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని... అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో సీఎం అడగ్గా... ఎవ్వరూ అడ్డుకోవడం లేదని ప్రజలు బదులిచ్చారు. దీనికి సీఎం స్పందిస్తూ...ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు.బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతోనే సభలో చప్పట్లు కొట్టించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో...ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార కార్యక్రమంలో ప్రజావేదిక సభకు వచ్చేముందు ప్రజలు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ చట్టబద్దత కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, మాజీమంత్రి జెసి దివాకర్ రెడ్డి,తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, జెసి పవన్ కుమార్ రెడ్డి, మాజీఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు రుద్రమ నాయుడు, విజన్ విశ్వనాథ్, కోడూరు నీలకంఠారెడ్డి, నారాయణస్వామి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం

**- నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్**





**బుక్కరాయసముద్రం,ఏప్రిల్, 06.అక్షర టైమ్స్:** గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలంటే దృఢమైన నాయకత్వం అవసరమని, ఆ దిశగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వమే సరైనదని మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. శింగణమల నియోజకవర్గంలో పదవి విరమణ చేసిన వైఎస్సార్సీపీ సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ సర్పంచ్‌లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ, గతంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గాంధీ గ్రామ స్వరాజ్య లక్ష్యంతో పాలన కొనసాగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇబ్బందులు పెరిగాయని విమర్శించారు. గ్రామ స్వరాజ్యాన్ని తిరిగి సాధించాలంటే జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్‌ల సేవలను అభినందించారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారు చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## మరూరు మాజీ సర్పంచ్ నాగన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి



**రాప్తాడు,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** రాప్తాడు మండలం యం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాపాడం నాగన్న అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి యం చెర్లోపల్లి గ్రామంలోని వారి స్వగృహంకు వెళ్లి నాగన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నాగన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని మీకు ఎప్పుడూ మేము అండగా ఉంటాము అని భరోసా కల్పించి వారికి తన సానుభూతిని తెలియజేశారు.

## అనంతపురం రూరల్ మండల ఇంచార్జ్ సర్వేయర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ డి రత్నాకర్ బాబు



**అనంతపురం/రూరల్, ఏప్రిల్06.అక్షర టైమ్స్:** అనంతపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ సర్వేయర్ గ ఈరోజు బాధ్యతలు స్వీకరించిన ఆర్ డి రత్నాకర్ బాబు రూరల్ పరిధిలోని గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎఫ్ లైన్ పిటిషన్, పట్టా సబ్ డివిజన్, పి జి ఆర్ ఎస్ , రీ సర్వే జాయింట్ ఎల్.పి.ఎం, పలు అర్జీలపై చర్చించి ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్లను ఆదేశించారు ఈ సమావేశంలో మండల సర్వేయర్ తో పాటు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు

## నీటి భద్రత సాగునీటిసంఘాలబాధ్యతకార్యక్రమం



**డి.హిరేహాల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** డి.హిరేహాల్ మండలం, దొడగట్ట చెరువు వద్ద రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం లో భాగంగా రాయదుర్గం శాసనసభ్యుడు కాలువ శ్రీనివాసులు అదేశాలు మేరకునీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమం ఎంపీడీవో శ్రీ దాసా నాయక్, సాగునీటి శాఖ ఏఈఈ నసీర్, తెలుగుదేశం మండల కన్వీనర్ మోహన్ రెడ్డి , మరియు దొడగట్ట చెరువు ఆయకట్టు అధ్యక్షులు రమాదేవి మరియు ఉప అధ్యక్షుడు సుంకన్న, టీసీ మెంబెర్స్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, ఆయకట్టు రైతులు సమక్షంలో చెరువు మరమ్మతులు గురించి అధికారుల దృష్టికి తెలియచేయడం జరిగింది. మరియు గోడిశెలపల్లి చెరువు, మళ్ళికేతి చెరువు, మాదేనాలి చెరువు ఈ మూడు చెరువులను, మరమ్మతులు గత నీరు చెట్టు కార్యక్రమం లో భాగంగా చెక్ డ్యామ్ లు పూడికను తొలగించవలసినదిగా, మరియు చెక్ డ్యామ్ లను రీపేరి చేయవలసినదిగా అధికారుల దృష్టికి తెలియచేయడం జరిగింది

## గాంధీ సర్కిల్ అభివృద్ధికి శ్రీకారం - రూపు రేకలు మారనున్న గాంధీ చౌక్

**- అభివృద్ధిలో మరొక అడుగు ముందుకు వేసిన ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు**







**కళ్యాణదుర్గం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి దూరంగా ఉన్న కళ్యాణదుర్గం పట్టణం రూపు రేకలు మార్చడంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మార్క్ కన్పిస్తోంది.ఇప్పటికే స్వంత నిధులతో భక్త కనకదాసు సర్కిల్, వాల్మీకి సర్కిల్ సర్వాంగా సుందరంగా రూపొందుతుండగా నేడు పట్టణంలోని ప్రధాన కూడలి గాంధీ సర్కిల్లో అభివృద్ధికి శ్రీకారం,చుట్టారు.మహాత్ముడి విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటుతో పాటు, పక్కనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకోసం ఆమరణ దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయబోతున్నారు.సర్కిల్ కూడా మరింత సౌకర్యంగా, సర్వాంగా సుందరంగా తయారు కాబోతోంది తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సోదరులు ప్రత్యేక పూజలు చేసి గాంధీ విగ్రహాన్ని తొలగించి అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డిష్ మురళి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయం పనింద్ర జేబీఎన్ కార్తీక్ ఏరిస్వామి ఆర్యవైశ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయండి

**దళితనాయకుల డిమాండ్**



**రాయదుర్గం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** రాయదుర్గం నియోజకవర్గం లో గతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము టవర్ క్లాక్ వద్ద ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా గాంధీ విగ్రహాన్ని, వాల్మీకి విగ్రహాన్ని, అంబేద్కర్ విగ్రహా లను తొలగించడం జరిగింది. అదే స్థానంలో అధికారులు అనుమతులు ఇవ్వడంతో గాంధీ విగ్రహం, వాల్మీకి విగ్రహం వారి కుల సంఘాలు విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇక మిగిలింది అంబేద్కర్ విగ్రహం ఒక్కటే, కావున రాయదుర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరగలేదని పట్టణానికి చెందిన దళిత నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలనిసోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డిని కోరారు. విగ్రహావిష్కరణకు ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా పాత టవర్ క్లాక్ నందు విగ్రహావిష్కరణకు పునర్నిర్మాణ అనుమతులు మంజూరు చేసి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు . ఈ కార్యక్రమంలో ఎస్. రామన్న రిటైర్డ్, ఈశ్వరయ్య,చందన రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్, ఏటీఎల్ గోవిందు, మధ్యాహ్నప్ప, గోవిందు, దశరథ, మారన్న, మేస్త్రి గణేష్, పులకుంట రామంజి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**రాయదుర్గం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాయదుర్గం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త ఇంటి పై జెండా ఆవిష్కరణ చేసి, ప్రముఖ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ స్థాపక సూత్రధారులలో ఒకరైన అటల్ బిహారీ వాజపేయి సేవలను స్మరించుకుంటూ, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నాని మాట్లాడుతూ, "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే లక్ష్యంతో పార్టీ ప్రజల కోసం కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు విశేష లాభాలు చేకూరుతున్నాయని వివరించారు.కార్యక్రమంలో భాగంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. రాయదుర్గం లోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల కు వెళ్లి చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్డు, పండ్లు, పంపిణీ చేయడం,పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పట్టణ ఉపాధ్యక్షుడు భీమసేన, జిల్లా కార్యవర్గ సభ్యురాలు హరిత, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శకుంతల, ఓ బి సి మోర్చా జిల్లా సెక్రెటరీ శిరీష, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు శివానంద, రూరల్ మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్లు డిష్ గోవిందు,శ్రీనివాసరెడ్డి, వన్నూరు స్వామి,షబ్బీర్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రాయ్, బోసుల రవీంద్ర, జకాతి కిష్ట, నాయకుల పవన్, కసందుల కుమార్, జగదీష్ ,తిప్పేస్వామి, సన్నప్పయ్య, బొమ్మక్క పల్లి గంగాధర, లెనిన్ భాష, తదితరులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయుడు రామారావు మృతి పార్టీకి తీరని లోటు : వైసిపి నాయకులు



**పామిడి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండలంలోని గజరాంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామారావు (45)(వెంకటరామిరెడ్డి) మృతి సమాచారం నాకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ఆర్ జితేంద్రగౌడ్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. రామారావు శుక్రవారం రాత్రి 44వ జాతీయ రహదారి నీలూరు రోడ్డు దగ్గర ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన చికిత్స నిమిత్తమై బెంగళూరుకు తీసుకొని పోయారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడం జరిగింది.మృతుడు ప్రజాసేవపట్ల అంకితభావం, పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,ఈదుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతులు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం వైయస్సార్సీపిలో చేరాడు. వైసీపీలో కూడా అందరి మన్నలను పొందుతూ ప్రజాసేవలో నిమగ్నమై జీవిస్తున్న నాయకుడుగా పేరు పొందడంతో వైసిపి నాయకులు కూడా దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ, మండలకన్వీనర్లు నాగూరు ఈశ్వరరెడ్డి, రామకృష్ణనాయక్, భయపరెడ్డి, ఓబులేష్, పార్వతీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కోటకొండ నరసింహులు, సూరి,రామచంద్ర, దేవేంద్ర యాదవ్,పుంజానాగేష్,రంగంవెంకటేష్, తదితర వైసిపి మండల నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు.

## సచివాలయ వద్ద వేచియున్న లబ్ధిదారులు సచివాలయ సిబ్బంది సమయపాలన ఏది



**గాండ్లపెంట,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు తప్పడం లేదు సచివాలయ సిబ్బంది కోసం లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది సచివాలయ సమయపాలన 10 గంటల దాటిన సిబ్బంది రాకపోవడంతో లబ్ధిదారులు అక్కడే కూర్చొని వేచి చేస్తున్నారు గంటలు గంటలు ఆలస్యంగా సిబ్బంది రావడంతో ప్రజలు విసుగెత్తి ఇండ్లకు వెళ్ళిపోతున్నారు ఉన్న అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే సచివాల అధికారులు సమయపాలన పాటించకుండా ఇస్తాను సార్ వస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు ఉన్నతా దికా రులు పరిశీలించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానం చేసి చూపించారు

- మనం వాగులు, వంకలు, చెరువులు అనుసంధానం చేద్దాం
- ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు
- గొట్లూరులో జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం ప్రారంభం
- ప్రతి నీటి బొట్టు విలువైనది - కాపాడుకుందామన్న శ్రీరామ్





**ధర్మవరం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** ఆరోజు ప్రధానిగా ఉన్న వాజ్ పెయ్ నదుల అనుసంధానం చేయాలని కలలు కన్నారని.. దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధ్యం చేసి చూపించారని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామంలో ఈ కార్యక్రమం వందల మంది రైతులు మధ్య ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెరువు వద్ద వంద రోజుల నీటి ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎక్కడో శ్రీశైలంలో ఉన్న కృష్ణా జలాలు ముదిగుబ్బ వరకు వస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి అన్నారు. ఆరోజు ప్రధానిగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పెయ్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నదులన్నీ అనుసంధానం చేస్తే దేశంలో సాగునీటి సమస్యకు పరిష్కారం చూపించవచ్చని ఆలోచించారన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానాన్ని చేశారన్నారు. పోలవరం దగ్గర పట్టిసీమ కట్టి డెల్టా ప్రాంతానికి గోదావరి జలాలను అందించారన్నారు. దీని ద్వారా కృష్ణాజలాల్ని సంపూర్ణంగా మనం వాడుకునే అవకాశం కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలు విజయవంతమయ్యాయన్నారు. కృష్ణా జలాలు మన ప్రాంతానికి రావడానికి కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నారన్నారు. బిస్లరీ వాటర్ కంటే ఎక్కువగా ఇందుకు ఖర్చవుతోందన్నారు. కాబట్టి ఈ నీటిని జాగ్రత్తగా వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. వర్షపు నీరు కూడా అంతకంటే విలువైనదని.. ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా మనం చర్యలు తీసుకోవాలన్నారు. ఒక చెరువుకు నీరు రావాలంటే దానికి ఉన్న మార్గాలను అన్వేషించి మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. వంకలు, వాగులు, చెరువులను అనుసంధానం చేసుకుంటే నీటి నష్టం ఉండదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఎక్కడికక్కడ నీటిని నిలుపుకోవడానికి వర్షపు నీటిని నిలుపుకోవడానికి మనం పనులు చేపట్టాలన్నారు. రానున్న పది రోజుల్లో చెరువుల అభివృద్ధికి ఏం చేయాలన్నది ప్రణాళిక రచించాలని.. ఆ తర్వాత 90 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మొత్తం వంద రోజుల ప్రణాళికతో వచ్చే వర్షాకాలం నాటికి మంచి ఫలితాలు ఉండే విధంగా చూసుకుందామని.. శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాలతో పాటు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

# పామిడిలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**పామిడి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలో భారతీయ జనతాపార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల బిజెపి అధ్యక్షుడు, అంజినాయక్, కార్యదర్శి కుమారస్వామిల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 47 ఏళ్ల క్రితం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీఅను ఇద్దరితో మొదలైన ప్రయాణం నేడు కోట్ల మందికి చేరువైన విజయ ప్రభంజనం సాగిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా భారతీయ జనతాపార్టీ దేశానికి, రక్షణగా, ధర్మానికి ప్రాణం పోస్తూ దశ దిశగా మారిందని,ప్రపంచ దేశాల్లో బలమైన పార్టీగా దేశ గౌరవప్రతిష్టలను, సంస్కారం సాంప్రదాయం సాంస్కృతికతను



ఆదర్శంగా దిక్సూచిగా వికసింప చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. తదుపరి అటల్ బిహారీ వాజ్పేయ్, లాల్ కృష్ణఅద్వానీల నేతృత్వంలో ప్రాంతీయ పార్టీలకు అతీతంగా జీవంపోస్తూ విశ్వహిందూపరిషత్ (ఆర్ఎస్ఎస్)లకు చేయూతనిస్తూ కుటుంబపాలన లేని పార్టీగా స్వశక్తిని సమకూర్చుకొని ప్రజలతో మమేకమైనపార్టీ భారతీయ జనతాపార్టీఅని భారతమాతకి జై,జైశ్రీరామ్ అనే నినాదంతో ఢిల్లీ నుంచి గల్లి వరకు అందరి నోట జిందాబాద్,కమలం గుర్తుకే మనఓటని ముక్తకంఠంతో ధ్వనించేలా పాటుపడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీని 700 పైన సంక్షేమ పథకాలను పెట్టి దేశ ప్రజలందరి చేత మన్ననలు పొందుతున్న మన భారతీయ జనతా పార్టీ భారతీయుల కోసమే పుట్టిన ఏకైక పార్టీ అన్నారు.ఇలాంటి ఆవిర్భావ దినోత్సవాలు ఎంతోమంది త్యాగాల వలన ఈరోజు 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నదని, జాతీయవాదమే మనపార్టీకి పునాది.కుహనా లౌకికవాదానికిసమాధి, ఓటమికి కుంగని ధీరత్వం గెలుపుకి పొంగని నాయకత్వం భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు వారోత్సవాలు జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చౌహాన్ అంజినాయక్, కుమారస్వామి. రామాంజనేయులు, యాతం వెంకట్రాంరెడ్డి,సుధీర్. సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం,పవన్ కుమార్,కుమారిరాథోడ్, రామచంద్ర, ఆనంద్, బెస్తనరేంద్ర. కుల్లాయిస్వామి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.భారత్ మాతాకీజై అనే నినాదంతో జండాకి వందన సమర్పన గావించారు.

# మరణంపై విజయమే ఈస్టర్

- ఘనంగా పునరుద్ధాన పండుగ వేడుకలు





**పామిడి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండలంలోని చర్చిలలో ఈస్టర్ పండుగను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పట్టణంలోని సి ఎస్ ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ విశ్వమోహన్ ప్రసంగిస్తూ క్రైస్తవులను ఉద్దేశించి బోధించారు. ఈ సందర్భంగా ఆయన ఏసుక్రీస్తు శిలువపై మృతి చెంది మూడవ దినాన మృత్యుంజయుడైన రోజున ఈస్టర్ పండుగగా క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా వేడుకలను నిర్వహిస్తారు.ఏసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుద్ధరణ కలిగిన రోజే ఈస్టర్ అంటారని పేర్కొన్నారు. మరణం పై భయాన్ని విడనాడేలా బోధించారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలకు వెళ్లి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రధాన కార్యదర్శి పరదేశి విజయశేఖరరాజు, సభ్యులు పిసీ.రత్నరాజ్, రవి అనిల్, సునీల్, వీరయ్య జయరాజ్ అబ్రహం ప్రసాద్, ప్రిస్కిల్లా, రీచెల్, రజని మంజుల దేవమ్మ,చంద్రకళ సుశీలమ్మ, శాంతమ్మ,ప్రశాంత్,,ప్రియదర్శిని, మాధురి,వాణి, కీర్తన, అంజలి,మెర్సీ, రమాదేవి, రాజు, పీటర్ విజయ్, స్టానిల్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోట్లలో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- "మన ఊరు - మన జెండా"తో చిన్నకోట్లలో బీజేపీ జెండా ఎగురవేత
- బీజేపీ ఆవిర్భావ దినోత్సవం : చిన్నకోట్లలో కార్యకర్తల ఉత్సాహం



**ముదిగుబ్బ,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలంలోని చిన్నకోట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "మన ఊరు – మన జెండా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీ.వి.యన్ మాధవ్ మరియు రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా "మన ఊరు – మన జెండా" కార్యక్రమ ఇన్‌చార్జ్ చల్లపల్లి నరసింహారెడ్డి, ముదిగుబ్బ మండల ఎంపీపీ మరియు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరణ, పార్టీ సిద్ధాంతాలపై అవగాహన, గ్రామ ప్రజలతో పరస్పర మేళవింపు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ దేశాభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. "మన ఊరు – మన జెండా" కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా బీజేవైఎం నాయకుడు బిల్లు కుళ్లాయప్ప, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వై. చంద్రమోహన్, అలాగే ఉత్తప్ప, రాజా, రఘురాముడు, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, నరేష్, గంగాధర్ రెడ్డి, నాగభూషణం, రవీందర్ రెడ్డి, గంగాధర, దేవుడు నాయక్, భాస్కర్ నాయక్, చంద్ర, ఆది, కాటమయ్య, నాగేంద్ర, నాగరాజు, రాఘవ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోట్ల గ్రామానికి చెందిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సీఎంను కలిసిన ఈటె స్వామిదాసు



**అనంతపురం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా యాడికి మండలంలోని వేములపాడులో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద సీఎం చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలోని వేములపాడులో జలధార నీటి భద్రత కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి క్రిస్టియన్ల సమస్యలపై పై చర్చించారు.

# జలధార - నీటి భద్రత" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

- టిడిపి నాయకుడు పర్వతనేని శ్రీధర్ బాబు



**బుక్కరాయసముద్రం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** నియోజకవర్గం యాడికి "జలధార - నీటి భద్రత" కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, నాయకులతో పాటు స్వాగతం పలికిన శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ టిడిపి నాయకుడు పర్వతనేని శ్రీధర్ బాబు.

# మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తికి రిమాండ్ విధించిన కోర్టు



**చెన్నేకొత్తపల్లి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురం గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను అదే గ్రామానికి చెందిన గుణ అనే అబ్బాయి పుట్టపర్తి నందు ఆటో డ్రైవర్ గా జీవిస్తుండేవాడు. అయితే గత నెల మార్చి 31న మైనర్ బాలికకి మాయ మాటలు చెప్పి కిడ్నప్ చేసి మరియు బలవంతంగా పెండ్లి చేసుకున్నందున అమ్మాయి తల్లిదండ్రులు పిర్యాదు చేయడంతో చెన్నేకొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ పోక్సో కేసు నమోదు చేసి గుణ ని కోర్టుకు హాజరుపరచగా నిందితునికి జ్యూడిషియల్ రిమాండ్ విధించడం వలన పోలీసులు ధర్మవరం సబ్ జైలుకు తరలించడం జరిగింది.

# గ్రామ స్వరాజ్య పాలనలో సర్పంచుల పాత్ర కీలకం, వైసిపి తాజా మాజీ సర్పంచ్లకు ఆత్మీయ సన్మాన సభ

- సమన్వయకర్త ఈరలక్కప్ప
- స్థానిక జడ్పిటిసి బి.అనంతరాజు



**రొళ్ళ,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండపం నందు సోమవారం వైయస్సార్సీపీ తాజా మాజీ సర్పంచ్లకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశామని స్థానిక వైసీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరులక్కప్ప, స్థానిక జడ్పిటిసి బి. అనంతరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య పాలనలో సర్పంచుల పాత్ర కీలకమని మడకశిర వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప, స్థానిక జడ్పిటిసి బి. అనంతరాజు అన్నారు. పదవి విరమణ పొందిన సర్పంచులు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులు,అందించిన సేవలు మరువలేవని మండల,మండల పరిధిలోని స్థానిక మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండవంలో సర్పంచ్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి మాజీ సర్పంచులకు శా లువాలు కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించామని వారు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పిటిసి బి అనంతరాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని స్థానిక జడ్పిటిసి బి. అనంతరాజు కొనియాడారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని స్థానిక జడ్పిటిసి బి. అనంతరాజు కోరారు. మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందించడంతో పాటు, ప్రజల కష్టనష్టాలలోనూ తోడుగా ఉంటానని మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు హామీ




**యాడికి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** యాడికి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమా ప్రజా వేదిక సభలో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యా ముఖ్యమంత్రి గారు మా యాడికి గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ కళాశాల లేక, దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక చదువును మధ్యలో ఆపేస్తున్నారని, తమరు యాడికి గ్రామంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీపై ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి,గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలోకి చేరికలు



**ముదిగుబ్బ,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ చేరికలు జరిగినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా "మన ఊరు – మన జెండా" కార్యక్రమం ఇంచార్జ్ చల్లపల్లి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ముదిగుబ్బ ఎంపీపీ మరియు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఈదలపల్లి గ్రామానికి చెందిన జ్యోతి రెడ్డి, గంగిరెడ్డి, పొడరాళ్లపల్లి రమణారెడ్డి, అలాగే ముదిగుబ్బ పట్టణానికి చెందిన ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, రేణుక, మునెమ్మ, మహమ్మద్ గౌస్ బీజేపీ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు వేసి నాయకులు వారిని ఘనంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు మేలు చేసే విధానాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.. సిఐటియు నాయకులు



**ధర్మవరం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు మేకలబాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, రెగ్యులర్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, పుల్లన్న, మాట్లాడుతూ మునిసిపల్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన అప్కాస్ కార్మికులకు మార్చి నెలకు సంబంధించిన జీతాన్ని ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, తల్లికి వందనంతో సహా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి,ప్రసాద్, పోకిరివెంకటేష్, సూరి, శీనా, రమేష్, చంద్ర, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# ప్లెక్సీల నిర్వహణపై సమావేశం : మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య



**ధర్మవరం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ప్లెక్సీల నిర్వహణపై పట్టణంలోని రాజకీయ నాయకులకు, ప్లెక్సీ నిర్వాహకులకు, మేదర సంఘ నాయకులతో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ధర్మవరం ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడైనా సరే ప్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలంటే మున్సిపల్ కార్యాలయం ద్వారా అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ప్లెక్సీలను ఏర్పాటు చేసిన తర్వాత నిర్ణీత సమయం ముగిసిన వెంటనే మీరే స్వతహాగా ప్లెక్సీలను తొలగించుకోవాలని తెలిపారు. రోడ్డు డివైడర్ల మధ్యలో ప్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పట్టణమునందు అనధికారికముగా కట్టిన ప్లెక్సీలను వెంటనే మీరే స్వతహాగా తొలగించుకోవలసినదిగా వారు తెలిపారు.

# తాడిమర్రి మండల కేంద్రంలో "మా ఊరు -- మన జెండా" కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**తాడిమర్రి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండల కేంద్రంలో "మా ఊరు -- మన జెండా" కార్యక్రమాన్ని మండల కన్వీనర్ దేవర రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ స్వామి, "మా ఊరు -- మన జెండా" కార్యక్రమం అధ్యక్షుడు చల్లపల్లి నరసింహారెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు అంబటి సతీష్, ధర్మవరం నియోజకవర్గ "మా ఊరు -- మన జెండా" ఇంచార్జ్ మరియు ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు మరియు ఇతర ముఖ్య అంశాలపై నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు వివరించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమం అనంతరం మండల కన్వీనర్ దేవర రాము గృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తాడిమర్రి మండలంలోని మరిమేకలపల్లి గ్రామంలో నిర్వహించిన "మా ఊరు -- మన జెండా" కార్యక్రమంలో కూడా నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, ఆరవేటి ఆనంద్, ఆరవేటి సదాశివానంద, బిల్లే చంద్ర, సింగిల్ విండో డైరెక్టర్ అనుగుర్తి రమణ, గంగాధర్, గంగులప్ప, ఉప్పర శ్రీనివాసులు, సురేంద్ర, ఏటుకూరి నాయుడు, పుల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు గంగులప్ప, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రామాంజనేయులు, అశోక్, ఓసురప్ప, ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సంబరాలు



**అమడగూరు,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు వేమనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిందని, నేడు దేశవ్యాప్తంగా 18 కోట్లకు పైగా సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు. దేశం కోసం అనే నినాదంతో పార్టీ నిరంతరం పనిచేస్తోందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఉచిత రేషన్ పంపిణీ, రైతులకు సంవత్సరానికి ?6000 ఆర్థిక సహాయం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. అలాగే, ప్రతి గ్రామంలో బీజేపీని బలోపేతం చేయడం లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, ఐ రాము, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి జయచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, శ్రీనివాసులు, ఉత్తప్ప, ఆదేప్పా తదితరులు పాల్గొన్నారు.

# పల్లకిలో పెళ్లికూతురు



నాకు ఎనిమిదేళ్లు ఉన్నప్పుడు ఒకేసారి మా దగ్గరి బంధువుల పెళ్లిళ్లు రెండు వచ్చాయి. అయితే.. రాయపర్తి పెళ్లి సందర్భంగా.. అమ్మ సందూక పోవడం, మళ్లీ దొరకడం గురించి చెప్పుకొన్నాం కదా! ఇప్పుడు మా మేనత్త కూతురి పెళ్లి ముచ్చట్లు.. మేం రాయపర్తి నుంచి వచ్చేసరికే ఇక్కడ ఇందిర వదిన పెళ్లి పనులు మొదలయ్యాయి. ఆడబిడ్డ కూతురి పెళ్లి కదా! మా అమ్మ కొంగు నడుముకు చుట్టి.. వెంటనే పెళ్లి పనుల్లో దిగింది. నాన్న అప్పటికే పూర్తి బిజీగా ఉన్నాడు. అత్తయ్య వాళ్లది బెంగుళూరు టైల్స్ ఇల్లే! అయినా అందంగా ఉండేది. ఇంటి ముందే పందిరి. ఓ పక్క జాజి తీగె, మరోపక్క మల్లె తీగె పాకి.. గుత్తులు గుత్తులుగా పూలుపూసి అందంగా ఉండేది. వదిన పెళ్లికోసం నాన్నే దగ్గరుండి తాటికమ్మలు కొట్టించి.. వాకిలంతా పందిళ్లు వేయించాడు. ఇంటి వెనుకకూడా మొత్తం పందిళ్లే వేసి.. కంది పొరకతో చుట్టూ గోడల్లాగా కట్టారు. వంటలకు వేరే దళ్లు కట్టించారు. వాగులోంచి ఇసుక తెప్పించి ఆ పందిళ్ల కిందే ఓ మూలగా పరిచి.. దాంట్లో వడ్ల గింజలు చల్లారు. రోజూ నీళ్లు చిలకరించడంతో ఆకుపచ్చని వరి మొలకలు వచ్చి.. అక్కడంతా చిన్న వరిచేనులాగా ఉండేది. ఆ ఇసుకలో పొడవునా పెద్ద మట్టికుండలు కొత్తవి తెప్పించి.. అందులో మంచినీళ్లు పోసి, పైన మట్టి కంచుళ్లు (మూతలు) పెట్టారు. అందులో నీళ్లు చల్లగా, తియ్యగా ఉండేవి. ఆ నీళ్లు తాగితే.. మళ్లీ దాహమే వేసేది కాదెందుకో!? ఆ నీళ్లలో ఎవరూ చేతులు పెట్టకుండా ఓ పొడవాటి అల్యూమినియం గంటెతో పోసుకునే ఏర్పాటు ఉండేది. మేము ఎవరమైనా వాటి దగ్గరగా వెళ్లామో.. "ఏయ్ పిల్లగాండ్లూ! ఆ నీళ్లల్ల చేతులు పెట్టి పాడు చెయ్యకుండి" అంటూ వంటచేసే అమ్మగారు పరిగెత్తుకొచ్చేది. విడిదింటికి పెళ్లివాళ్లు రాగానే.. ఆ నీళ్లతోనే నిమ్మకాయలతో షర్బత్ చేసి ఇచ్చారు. ఆ షర్బత్ రుచికి.. అబ్బో! ఇప్పటి ఏ కూల్ డ్రింకూ సరిపోదు.

ఇక ఒకాయన నాలుగు రోజుల ముందే గులాబీ, పసుపు, లేత నీలం, తెలుపు, ఎరుపు, లేత ఆకుపచ్చ రంగు కాగితాలు తెచ్చి ఓ పెద్ద కత్తెరతో అందమైన డిజైన్లు కట్ చేసేవాడు. గోధుమపిండి ఉడకపెట్టి చేసిన లైతో.. దూలాలకూ, వాసాలకూ, చేరేడులకూ (గుమ్మాలకు) అతికించేవాడు. ఆయన కత్తెరను చకచకా తిప్పుతూ హంసలూ, నెమళ్లూ, ఏనుగులూ, ఆకులూ, పువ్వులూ.. ఇలా రకరకాల డిజైన్లు కత్తిరిస్తుంటే, మా క్రాఫ్ట్ సారు కంటే ఈయనే పెద్ద ఆర్టిస్టు అనిపించేది. పిల్లలమంతా ఆయన చుట్టూ కూర్చొని ఏది తెమ్మంటే అది తెచ్చిస్తూ ఉండేవాళ్లం. ఆ పెళ్లిలో ఒక సంఘటన నాకు బాగా గుర్తుంది. పల్లకీకి రకరకాల పూసల హారాలు వేలాడదీసి అందంగా తయారుచేశారు. పెళ్లి అయ్యాక పెళ్లికొడుకు అలిగి విడిదింటికి వెళ్లాడని చెప్పారు. మా వదినను ఫొటోలో గోదాదేవిలా బాగా తయారుచేసి, ఆ పల్లకిలో కూర్చోబెట్టి మోస్తూ తీసుకెళ్లారు. బోలెడు మంది ఆడవాళ్లు, మగవాళ్లు ఊరేగింపుగా బయల్దేరి విడిదింటికి వెళ్లారు. బ్యాండు వాళ్లు దసరా బుల్లోడు పాటలు వాయిస్తుంటే.. పిల్లలమంతా ఆ గుంపులోనే ఎలాగూ ఉంటాం కదా! అక్కడికి వెళ్లాక పెద్దవాళ్లు ఏవో జోకులు వేసుకుని నవ్వుకున్నారు. పెళ్లికొడుకు లేచి మాతోబాటు వచ్చేయబోతుంటే.. వాళ్ల వాళ్లంతా "లేదు.. లేదు.. అమ్మాయి ఒక పాట పాడాల్సిందే! అందాక లేచేదే లేదు" అన్నారు. ఇక పెళ్లికూతుర్ని కూచోబెట్టి అందరూ చుట్టూ చేరారు. "పాడు పాడు" అంటుంటే ఏం పాడుతుంది పాపం!

అయితే.. కావాలనే పాడిందో, ఆ టైంకి ఏమీ గుర్తురాలేదో గానీ.. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఓ పాటైతే పాడింది. "చీకటిలో.. కారు చీకటిలో.. కాలమనే కడలిలో.. శోకమనే పడవలో.. ఏ దరికో.. ఏ దెసకో.." అంటూ సాగిందా పాట. విన్నవాళ్లంతా ఏమనాలో తెలియక.. అలాగే చూస్తుండి పోయారు. పెళ్లికొడుకు నవ్వుతూ చూస్తుంటే వాళ్ల వాళ్లెవరో.. "ఉంకో పాట పాడమ్మా! పెండ్లి కదా.. అటువంటి పాటలు పాడొద్దు. కొంచెం సంతోషపడే పాటపాడితే బాగుంటది" అన్నారు. దాంతో వదిన గొంతు సవరించుకుని.. "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా! రాజసాన ఏలరా!" అని పాడగానే అందరూ ముసిముసి నవ్వులు నవ్వుతూ మురిసిపోయారు. తరువాత మళ్లీ అందరూ పెళ్లికొడుకునూ, పెళ్లికూతురునూ పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపుతో పెళ్లింటికి తీసుకొచ్చాక భోజనాలు చేశారు. సాయంత్రం అప్పగింతలయ్యాక.. వదిన వెళ్లిపోతుంటే ఆడవాళ్లంతా బాగా ఏడ్చారు. ప్రతివాళ్లూ పెళ్లి కూతురు దగ్గరికి రావడం, ఆమెను కౌగలించుకుని.. "అత్తగారింటికి పోతున్నవా బిడ్డా!" అని ముక్కులు చీదుకుంటూ, కొంగుతో కళ్లు తుడుచుకుంటూ బిగ్గరగా ఏడవడం, పెళ్లి కూతురు కూడా వాళ్లతోబాటు ఏడవడం, ఇదంతా పెళ్లికొడుకు బిత్తరపోయి చూడటం. ఇప్పట్లా వధూవరులు పెళ్లిలోనే మాట్లాడుకోవడం అప్పుడుండేది కాదేమో మరి.. ఆయన కూడా పెళ్లికూతుర్ని ఊరుకుంచే ప్రయత్నమేదీ చేసినట్టు కనిపించలేదు. ఏదో విధంగా పెళ్లి కూతురు తనంత తానే దుఃఖాన్ని ఆపుకొని కొంచెం తేరుకునేసరికి.. పక్కింటి వాళ్లో, పాలు పోసేవాళ్లో, పిండిగిర్నీ వాళ్లో, కిరాణా కొట్టు వాళ్లో ఎవరో ఒకరు వచ్చి.. "పోతున్నవా తల్లీ!" అని మళ్లీ ఏడిపించడం.. పెళ్లి కూతురు ఏడ్చేసరికి "ఊకో అమ్మా.. ఆడిపుటుక పుట్టినాక తప్పుతదా! అత్తగారింటికి పోవలసిందే! ఇగ నీ చిన్నప్పటి ఆటలు, పాటలు అన్నీ బంద్. గా వాళ్లు ఎట్ల జెబితే గట్ల ఇనాలె!" అంటూ మళ్లీ రెచ్చగొట్టి ఏడిపించేది. మొత్తానికి పెళ్లి బృందం బస్సు ఎక్కి వెళ్లిపోయేటప్పుడు బ్యాండ్ వాళ్లు దసరా బుల్లోడులోని 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా!' పాట పాడటం మాత్రం మర్చిపోలేదు.

# సొమ్ముల పెట్టె దొరికెరా..



నేను ఎనిమిదేళ్ల పిల్లగా ఉన్నప్పుడు మా కజిన్ పెళ్లికోసం రాయపర్తి వెళ్లాం. ఆ ప్రయాణంలోమా అమ్మ సందూక మిస్ అయ్యింది. బస్సు దిగేటప్పుడు అమ్మ బ్యాగు పట్టుకుని దిగితే.. పైనున్న పెట్టెను నర్సి తీసుకొచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసింది.. అది మనది కాదని. ఇక అందరూ నర్సిని.. "ఏంది పిలగా! గది తెల్వలేదా?! పదహారేండ్ల పిలగానివి. ఎందుకొచ్చినట్టు? పెట్టె సరిగ్గ దింపుకోవద్దా? గిప్పుడు చూడు, అండ్ల ఉన్నవి ఎవరు తెచ్చిస్తరు? నువ్వు తెస్తవా?" అని నేరం అతనిదేనని నిర్ధారించారు. "వాడెవడో వానిపెట్టె మీరు దింపుకోని ఇటు రాంగనే.. వాడుకూడా మజ్జల ఎక్కడ్నో దిగిపోతె అయిపాయె! మీరు ఎతికినా వాణ్ని ఎక్కడ దొరుకబట్టరు?!" అని మరో అపశకున పక్షి అనడం.. ఇలా ఎవరికి తోచింది వాళ్లు మొదలుపెట్టారు. దాంతో అమ్మకు బాగా ఏడుపు వచ్చింది. ఆ పెట్టెలోనే అమ్మ పట్టుచీరలు, మా కొత్త బట్టలతోబాటు నగలన్నీ ఉన్నాయి మరి. అంత నిస్సహాయతలోనూ.. "నర్సిగాడినేం అనకండి. వాణి తప్పేమున్నది. నేనే చూసుకుంటే అయిపోయేది" అన్నది. మా అత్తమ్మ వచ్చి కూడా ఏం చేయాలో ఏం చెప్పాలో తోచక.. "ఏం కాదులేవే శకుంతలా! నా బట్టలు కట్టుకుందువు. నువ్వు ముందుగాల మొహం కడుక్కోని చాయ్ తాగు" అన్నది. అక్కడున్న వాళ్లందరికీ మంచి టాపిక్ దొరికినట్టయి.. తమ తెలివితేటలతో రకరకాల ఊహాగానాలు చేసి చక్కటి స్క్రీన్‌ప్లేతో వివరించడం, చర్చించడం చేశారు. కాసేపటికి పెళ్లి కూతురు తండ్రి భద్రాద్రి మామయ్య (మేము ఆయన్ని రాయపర్తి మామయ్య అనేవాళ్లం) పెళ్లి పనుల్లో ఉన్నవాడల్లా వచ్చి.. "ఏం గాదు! నేను పొయ్యి ఎట్లనన్న వాణ్ని పట్టుకొని.. నీ పెట్టె నీకు తెచ్చిస్త! నువ్వు భయపడకు చెల్లే!" అని.. అందరితోటి "మీరంత చుట్టుచేరి దాన్ని ఏడిపిస్తున్నరా! ఏం గాదు, రేపు పొద్దున సూర్యుడు పొడిచే లోపల నేను తేకుంటె.. నా పేరు తీసి వేరే పేరు పెట్టుకుంట" అని అందర్నీ నవ్వించాడు.

## వాసవి కన్యకాపరమేశ్వరి కుంభాభిషేకానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును ఆహ్వానించిన ఆర్యవైశ్య సోదరులు



**కళ్యాణదుర్గం,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కుంభాభిషేక మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీలలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్యవైశ్య సంఘానికి చెందిన సోదరులు భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతపురంలోని వారి స్వగృహం బృందావనము లో కలుసుకుని, కుంభాభిషేక కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కుంభాభిషేక వేడుకలు మూడు రోజుల పాటు వైభవంగా జరగనున్న నేపథ్యంలో భక్తులు భారీగా హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు ఆర్యవైశ్యులు పాల్గొని ఆహ్వానం తెలియజేశారు.

# కాళేశ్వరాన్ని పునరుద్ధరిస్తేనే మనకు భవిష్యత్తు



మానవ మనుగడకు కావాల్సినవి ప్రధానంగా గాలి, నీరు.సకల జీవకోటికి ప్రాణాధారమైన నీటి కోసం దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య యుద్ధాలూ జరుగుతున్నాయి. ఆ నీటి కోసం జరిగిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ చరిత్రను ఒకసారి పరికించి చూస్తే నాడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దుర్భరంగా ఉండే ది. ఒకవైపు కులవృత్తులు కనుమరుగైపోయి, మరోవైపు నీటి వసతి లేక రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఆకలి కేకలతో తెలంగాణలో బతుకలేక, చావలేక ఎన్నో కుటుంబాలు వలసెల్లిపోయాయి. కొంతమంది రైతులు ఉన్న ఊరిని, కన్న తల్లిని విడిచిపోలేక ఎడాపెడా బోర్లు వేసి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఒకప్పుడు తెలంగాణ అంటేనే కరువు.. రైతు ఆత్మహత్యలు.. వలసలకు కేరాఫ్ అడ్రస్. అలాంటి తెలంగాణ రూపురేఖలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పూర్తిగా మారిపోయాయి. నేడు చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భూగర్భ జలాలు పెరిగాయి. ఇదంతా కాళేశ్వరం పుణ్యం కాదా! తెలంగాణలో నేటికీ మెజారిటీ ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయానికి మూలమైన నీటి కోసం ఒక భారీ ప్రాజెక్టు నిర్మించడం తప్పా? అయినా తెలంగాణ ఉద్యమ నేపథ్యమే నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ నీళ్ల సమస్య స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి తెలంగాణకు జీవన్మరణ సమస్యలా తయారైంది. అలాంటి సమస్యను కేసీఆర్ తరిమికొట్టారు. తెలంగాణ ఏర్పాటుతో మన నిధులు మనకు దక్కాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో నీళ్లూ దక్కాయి. అయితే, ఈ ప్రాజెక్టుపై మొదటినుంచీ కొందరు విష ప్రచారం చేస్తుండటం హేయం. సాధారణంగా నీరు ఎక్కువగా ఎక్కడైతే లభ్యమవుతుందో అక్కడే ప్రాజెక్టులు నిర్మిస్తారు. నది జన్మస్థానం నుంచి ఎంత కిందికి వెళ్తే అంత నీటి లభ్యత ఉంటుందనేది జగమెరిగిన సత్యం. జన్మస్థానం నుంచి నది కిందికి పయనించే కొద్ది ప్రవాహ మార్గంలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలు, పాయలు కలుస్తుంటాయి. అందుకే డిజైన్‌ను మార్చి, ప్రస్తుత ప్రాంతంలో ప్రాజెక్టును కట్టాల్సి వచ్చింది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియో గురించి చూద్దాం. ఈ కాస్ట్ బెనిఫిట్ రేషియోను అసలు ఎలా చూడాలి? అసలు ఏ రంగంలో చూడాలి? మానవాళికి తాగునీరు అందించే విషయంలో చూడాలా? లేదా మానవ మనుగడకు అవసరమైన ఆహారాన్ని అందించే వ్యవసాయరంగానికి కావలసిన నీళ్లను ఇవ్వడంలో చూడాలా? పారిశ్రామికరంగానికి నీళ్లను అందించి, ఉద్యోగాలు కల్పించినందుకు చూడాలా? అసలు ఏ రంగంలో చూడాలి? ఈ విషయమై మేధావులకు అవగాహన లేకపోతే ఎలా? ఇంకా నేడు కొంతమంది కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. అదేమిటంటే.. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినట్టయితే నేడు పంపుసెట్లు ఎందుకు పెరిగాయని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పంపుసెట్లు గతంలో కంటే పెరిగాయనేది వాస్తవం. దానికి ప్రధాన కారణం భూగర్భజలాల పెరుగుదల, నాణ్యమైన విద్యుత్తు సరఫరా. భూగర్భజలాలు పెరగడానికి ప్రధాన కారణం కాళేశ్వరం. మరొక ప్రశ్న ఏమంటే.. గత ఖరీఫ్ సీజన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వాడకపోయినా రికార్డు స్థాయిలో వడ్లు పండాయని చెప్తున్నారు. అదే రికార్డు పంట గత రబీ సీజన్‌లో ఎందుకు పండలేదు. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను ఖరీఫ్ కంటే రబీ సీజన్‌లో ఎక్కువగా వాడుతాం. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే.. ఖరీఫ్‌లో వరి మాత్రమే ఎక్కువగా పండిస్తాం. అదే రబీ సీజన్‌లో వరితో పాటు అన్ని రకాల పంటలు పండిస్తాం. ఈ వాస్తవాలను గ్రహించాలి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, మేధావులు కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలి. అర్ధసత్యాలు వల్లె వేయడం మాని కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు సమాయత్తం కావాలి. అప్పుడే తెలంగాణ రైతాంగానికి భవిష్యత్తు ఉంటుంది.

# పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు'



పట్టుగొమ్మలు'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుంచి రెండు లైన్ల రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్టుగా ఉంటుంది. గత ఎనిమిదేండ్లుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామం మత సామరస్యానికి పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5,000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. సామాజిక వర్గాల వారీగా కుటుంబాలు ఎస్టీ: 5, ఎస్సీ: 230, బీసీ: 630, ఓసీ: 65, ముస్లిం మైనారిటీ: 40. ఈ గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3,300 ఎకరాల భూమి ఉన్నది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాల వారున్నారు. ఇదీ స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరి పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950, మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్టు చెప్తారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. (ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950, మే 22 నుంచి ఈ గ్రామాన్ని తునికి ఖల్సాగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికి మక్త, తునికి బొల్లారం గ్రామాలున్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఓఆర్ఆర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అన్నిరకాల రాజకీయ పార్టీలున్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1,113 ఎకరాలు, స్థానికేతరులకు 1,203 ఎకరాలున్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమి లేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాల వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: ఎస్టీ: 0, ఎస్సీ: 135, బీసీ: 363, ఓసీ: 36, మైనారిటీ: 25. ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయల మార్కెట్ దగ్గరగా ఉండటంతో ఆధునిక పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తారు. కూరగాయలు, ఆకుకూరలు, వరి, ఆలుగడ్డ ఇక్కడి ప్రధాన పంటలు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు, చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతున్నది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులుంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు, 5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలున్నాయి. 80 శాతం మంది అక్షరాస్యులే. ఇంత పెద్ద గ్రామంలో ఒక హోటల్, ఒక స్వీట్‌షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి.

యువత కూడా వ్యవసాయం పనులు, రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నది. తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ. చిన్న, చిన్న పంచాయితీలను కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్థులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులున్నాయి. గ్రామ పంచాయతీలో 9 మంది సిబ్బంది పనిచేస్తారు. ఒక ట్రాక్టర్ ఉన్నది. గ్రామం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంటగ్యాస్ కనెక్షన్ ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్లున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆర్‌సీసీ ఇండ్లున్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటుచేశారు. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు, జాతీయ జెండా ఉన్నది. గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలున్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్‌స్టేషన్, శ్మశానవాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, రైతువేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుని గుళ్లు, మసీదులున్నాయి. ఏటా ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ బెడ్‌రూంలు కట్టి అర్హులకు అందజేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా/ చేయూత పింఛన్ల వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పింఛన్లు 179, వితంతు పింఛన్లు 184, వికలాంగుల పింఛన్లు 36, బీడీ వర్కర్స్ పింఛన్ 18, ఒంటరి మహిళల పింఛన్లు 9 మందికి వస్తున్నది. అటు వ్యవసాయం, ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులాడుతున్నాయి. గత ఎనిమిదేండ్ల నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉన్నది. గత పదేండ్లుగా ఒక రైతు, ఇద్దరు రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర రూ. ఒక కోటి పైన పలుకుతున్నది. పనిలో, సమష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

# ప్రజల ప్రాణాలతో 'రసాయన' చెలగాటం



బ్రెజిల్‌లో జూన్ 3వ తేదీన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంలో వాతావరణ సంక్షోభంపై జరిగిన సెమినార్‌లో భారత్ తరపున ఎంపీ బైరెడ్డి శబరి అద్భుతంగా ప్రసంగించారు. 1970లో చిప్కో ఉద్యమాన్ని ప్రపంచం ముందుంచి, పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ చేస్తున్న కృషిని బ్రిక్స్ దేశాలకు వివరించారు. కానీ, ఆమె ప్రసంగానికి కొన్ని గంటల ముందు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడింది. బహుశా ఈ ఘటన గురించి తెలిసి ఉంటే, ఆమె అలా ప్రసంగించేవారు కాదు. పర్యావరణం కాలుష్య భరితంగా మారుతున్న ప్రస్తుత కాలంలో వినాశనానికి దారితీస్తున్న అంశాలపై చర్చించుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యవంతమైన జీవన మనుగడను కోరుకునేవారిపై ఉన్నది. చట్టాలను రూపొందించే స్థానాల్లోకి పారిశ్రామికవేత్తలు రావడంతో పర్యావరణ చట్టాలు వారికి చుట్టాలుగా మారిపోయాయి. అభివృద్ధి మాటున జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి తెలుసుకోకపోతే సకల జీవరాశుల భవిష్యత్తు తరాలను ప్రమాదంలోకి నెట్టినవారవుతాం. అభివృద్ధికి నోచుకోని,ఆర్థికంగా, విజ్ఞానపరంగా వెనుకబడిన ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఎప్పుడూ ఉంటుంది. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు, ఏపీలోని కర్నూల్ జిల్లాల పరిధిలో ఉన్న తుంగభద్ర, కృష్ణా నదుల తీరం వెంట ఫ్యాక్టరీలను నెలకొల్పుతూ పాలకులే పర్యావరణ పరిరక్షణ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకుల అవతారమెత్తడంతో పర్యావరణం మరింత ప్రమాదంలోకి జారుకుంటున్నది. తమ అభిప్రాయాలనే ప్రజాభిప్రాయాలుగా పోలీసుల పహారాలో వారు తీర్మానాలు చేసుకుంటున్నారు. భవిష్యత్తు తరాలకు మేలైన సమాజం కోసం గొంతెత్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా పాలకులు చిత్రీకరిస్తున్నారు.

గద్వాల జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ కొన్ని నెలలుగా అక్కడి రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కానీ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అర్ధరాత్రి స్వరాష్ట్ర కలలను చిద్రం చేస్తూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు నిషేధించిన పీఎఫ్‌వోఏ రసాయనం ఉత్పత్తిని చేపట్టవద్దంటూ అభిప్రాయాన్ని చెప్పేందుకు వెళ్లిన ప్రజలపై, ప్రజాసంఘాల నాయకులపై కర్నూల్ జిల్లా తుంగభద్ర నది ఒడ్డున రాజకీయ నాయకుడిగా మారిన పారిశ్రామికవేత్త దాడి చేయించారు. పర్యావరణ పరిరక్షణకు కాపలా ఉండాల్సిన నాయకులే కాలుష్య సమాజం కోసం పాకులాడుతుండటం దురదృష్టకరం. ఫ్యాక్టరీల ఏర్పాటుతో కొంత మేర ఆస్తి నష్టం జరిగినా.. నీరు, వ్యవసాయ భూమి లభ్యత తగ్గినా పర్వాలేదు. కానీ, తమ మనుగడే ప్రమాదంలో పడితే, భవిష్యత్తు తరాల ఉనికే ప్రశ్నార్థకంగా మారితే ప్రజలు కచ్చితంగా ఆందోళనలు చేస్తారు, చేయాలి కూడా. గద్వాల జిల్లా, కర్నూల్ జిల్లాల్లో ఏర్పాటుచేసే లేదా విస్తరించే ఫ్యాక్టరీల మూలంగా ఆ ప్రాంతాలకే నష్టం జరుగుతుందని అనుకోవడం పొరపాటే. ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల వాయు కాలుష్యంతో పాటు నేల, నీటి కాలుష్యం జరుగుతుంది. శ్వాసకోశ, చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. నాణ్యత దెబ్బతింటుంది.

పాలమూరు గ్రామాల్లో వ్యవసాయమే ప్రధాన వనరు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తే పాలమూరు జిల్లా మళ్లీ వలసలమయం అవుతుంది. కర్నూల్ జిల్లా నది ఒడ్డున విస్తరించాలని చూస్తున్న ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే రసాయనాల మూలంగా పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందని నిపుణులు ఇప్పటికే ధ్రువీకరించారు. పీటీఎఫ్ఈ ఉత్పత్తిలో వాడే పీఎఫ్ఏఎస్(పర్- పాలీఫ్లోరోఅల్కైల్) రసాయనాలు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తాయి. పీఎఫ్‌వోఏ వంటి హానికరమైన పదార్థాలను ఇవి విడుదల చేస్తాయి. పీఎఫ్‌వోఏ వాతావరణంలో సులభంగా కలిసిపోతుంది. అంతేకాదు, వాతావరణం నుంచి అంత త్వరగా తొలగిపోదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ సంస్థ ఈ రసాయనాన్ని క్యాన్సర్ కారకంగా వర్గీకరించింది. ఫ్యాక్టరీ యాజమాని ప్రభుత్వంలో భాగస్వామి కావడంతో పర్యావరణ ఉల్లంఘనలు యథేచ్ఛగా జరిగే ఆస్కారం ఉంటుంది. వరదలు వచ్చినప్పుడు రసాయన వ్యర్థాలు నదిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే కర్నూల్ జిల్లాతోపాటు జోగులాంబ జిల్లాలోని అలంపూర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ ప్రాంతాలు భవిష్యత్తు లో క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాలుగా మారుతాయి. ఈ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలోని నదీ తీర ప్రాంతాలకే ఎక్కువ నష్టం జరుగుతుంది.

పీఎఫ్‌వోఏ రసాయనం మూలంగా సంభవించే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన చాలా దేశాలు దీన్ని నిషేధించాయి. 2014లో అమెరికా, 2020లో యురోపియన్ యూనియన్ దీన్ని పూర్తిగా నిషేధించాయి. కానీ, మన దేశంలో, మన రాష్ట్ర సరిహద్దులోని తుంగభద్ర తీరం వెంబడి మాత్రం ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా రసాయనాల ఉత్పత్తికి పూనుకున్నారు. మే 14న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో అక్కడి ప్రజాసంఘాల నాయకులపై దాడి జరిగింది. దీంతో కర్నూల్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన బాటపట్టారు. కానీ, తెలంగాణ ప్రభుత్వంలో మాత్రం చలనం లేదు. అమయాక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్య కారక రసాయనాలపై విచారణ చేపట్టాలి. అంతేకాదు గద్వాల జిల్లాలో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఇథనాల్ ఫ్యాక్టరీ మూలంగా కలిగే నష్టాలపై రైతులు, ప్రజాభిప్రాయాలను